


# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 24 అక్టోబర్ 2025


# చెరువుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట పట్టణంలోనీ మల్లె చెరువు,పంద చెరువు,కొత్త చెరువులలో ఆక్రమణలను స్థానిక తహసిల్దార్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చెరువులు, కాలువలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, చెరువులు కాలువలు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. చెరువు చుట్టూ గల హద్దులను అధికారులు అడిగి తెలుసుకున్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని అన్ని చెరువులని పగడ్బందీగా సర్వే చేసి ఎఫ్ టి ఎల్ , బఫర్ జోన్ లలో వస్తున్న సర్వే నెంబర్స్ నెంబర్లు సబ్ డివిజన్ సహా సర్వే చేసి అందులో ఎటువంటి శాశ్వత కట్టడాలకు అనుమతులు ఇవ్వకుండా మున్సిపాలిటీ ,రెవెన్యూ ఇరిగేషన్, అధికారులు

మిగతా 2 లో..

# మా ప్లాట్లు మాకు ఇప్పించండి

## మంత్రికి మొరపెట్టుకున్న గౌతమ్ నగర్ వాసులు



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

పైసా పైసా కూడా పెట్టి కొనుక్కున్న తమ ప్లాట్లను ఇతరులు కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారి చెర నుంచి విముక్తి కల్పించాలని మా ప్లాట్లు మాకు ఇప్పించాలని గౌతమ్ నగర్ కాలనీవాసులు మంత్రి పొంగులేటికి విన్నపించుకున్నారు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని నాగులపల్లి గ్రామ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినారు ఈ సందర్భంగా పలువురు ప్లాట్ ఓనర్లు మంత్రికి వారు ఎదుర్కొంటున్న సమస్యను 40 సంవత్సరాలుగా నాగులపల్లి లోని సర్వేనెంబర్ 134 135లో 200 ఎకరాల భూమిని

మిగతా 2 లో..

## ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్, జూనియర్ కాలేజీ సంబంధించి పెండింగ్ పనులను

# పరిశీలించి సమీక్ష చేసిన నిర్మల, జగ్గారెడ్డి

**హై స్కూల్ , కళాశాల మధ్య కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 50 లక్షలు**

**కలశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం 50 లక్షలు**

**హై స్కూల్, కలశాల గ్రౌండ్ లో గ్రావెల్ కోసం 20 లక్షలు**

**హై స్కూల్ లో కొత్తగా నిర్మించిన బిల్డింగ్ పెయింటింగ్ కోసం 10 లక్షలు**



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

గురువారం సంగారెడ్డి పట్టణంలోని గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ మరియు కాలేజ్ ని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పర్యటించారు ఆరు నెలల కిందట బాయ్స్ హై స్కూల్, జూనియర్ కళాశాల ను వేరు చేస్తూ ప్రహరీ గోడ నిర్మించాలనే ప్రతిపాదన వచ్చిందిఎందుకు ఇప్పటివరకు పూర్తి కాలేదుబడ్జెట్ లేకపోవడం తో పనులు జరగలేదు అని సమాధానమిచ్చి న అధికారులుప్రహరీ గోడ, గేట్ నిర్మాణం , ఇతర పనుల కోసం 50 లక్ష

మిగతా 7లో..

## రేషన్ బియ్యం అక్రమ రవాణా ను

# అరికట్టాలి

**అక్రమ రవాణా, నిల్వలపై నమోదు చేసిన 6-ఏ కేసుల పురోగతి పై కలెక్టర్ సమీక్ష.**

**విజిలెన్స్ బలోపేతం, ఆధారాలు సేకరణపై దృష్టి సాధించాలి.**

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై పౌరసరఫరాల శాఖ నమోదు చేసిన 6-ఏ కేసుల పురోగతి పై పౌరసరఫరాల శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, పోలీస్ శాఖ అధికారుల తో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పౌరసరఫరాల అధికారి (డీసీఎస్ఓ), డీఎం సివిల్ సప్లై, పోలీసు అధికారులు, ఏసీటీఓ, సాంకేతిక సహాయకులు, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేసుల పరిశీలనలో వేగం తీసుకురావాలని, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేసారు. బియ్యం అక్రమ రవాణా వాహనాలను పట్టుకున్నప్పుడు పోలీసు, రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా వీడియో, ఫోటో ఆధారాలను

మిగతా 2 లో..

# అసైన్మెంట్ రహదారులపై రెవెన్యూ దృష్టి

**కొండాపూర్, మేజర్ న్యూస్**

**ప్రైవేట్ వెంచర్ల వినియోగంపై విచారణకు ఆదేశాలు**

**రెవెన్యూ అధికారుల తనిఖీ**

**సూర్య కథనానికి స్పందన**


అసైన్మెంట్ భూముల్లోని రహదారులు ప్రైవేట్ వెంచర్లకే ?

# రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి

# చెరువుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి



(మొదటి పేజీ తరువాయి..)

కలిసి పనిచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజిని, ఆర్ ఐ గౌస్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.





# మా ప్లాట్లు మాకు ఇప్పించండి

(మొదటి పేజీ తరువాయి..)



ప్లాటుగా చేసి అమ్మేశారని అప్పట్లో అందరం పైసా పైసా కూడా పెట్టి సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు ప్లాట్లు ప్లాట్లు కొనుక్కోవడం జరిగిందన్నారు ప్రస్తుతం భూముల ధరలు విపరీతంగా పెరగపోవడం వలన కొందరు వ్యక్తులు మా ప్లాటర్లోకి మమ్మల్ని వెళ్లకుండా అడ్డుకోవడం బెదిరిస్తున్నారు బెదిరింపులకు పాల్పడం వంటివి చేస్తున్నారని అన్నారు న్యాయబద్ధంగా కొనుగోలు చేసిన తమ ప్లాట్ లలో ఇల్లు కట్టుకోవడం కోసం తెల్లాపూర్ మున్సిపాలిటీ నుంచి అనుమతి సైతం తీసుకున్నామని అయినప్పటికీ తమను ఏదో విధంగా ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కొద్ది రోజుల క్రితం తమ ప్లాట్ల వద్దకు వచ్చి పనులు చేస్తుంటే రెవెన్యూ అధికారులు వచ్చి పనులు ఆపివేస్తున్నారని ఆపేయమని అసలు వాళ్ళు ఎందుకు తమ ప్లాట్లు వద్దకు వచ్చి పళ్ళు ఆపేస్తున్నారు అర్థం కావట్లేదన్నారు ఎంతో కష్టపడి కొనుక్కున్న తమ ప్లాట్లను తమకు కాకుండా ఎందుకు చేస్తున్నారో తెలియలేదని ఈ విషయంలో తమకు న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తమ సొంతింటి కల సహకారం చేయాలని మంత్రి కి విజ్ఞప్తి చేశారు గౌతమ్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ న్యాయబద్ధంగానే తమ ప్లాట్లో కోసం పోరాట చేస్తున్నామని అన్నారు ఈ విషయంలో అధికారులు తమకు సహకరించి న్యాయం చేయాలని విధంగా చూడాలన్నారు నిర్మాణం విషయంలో అన్ని అనుమతులు తీసుకునే బళ్ళు చేపడతాము జరుగుతుందని ఆయన రెవెన్యూ అధికారులు వచ్చి ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు అర్థం కావడం లేదు అన్నారు సుమారు 4ఏళ్ల క్రితం కొనుక్కున్న తమ ప్లాట్లు తమకు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్టు తెలిపారు అందుకు మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారని తమ ప్లాట్ల విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజారని తెలిపారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారు కృతజ్ఞతలు తెలిపారు ఇల్లు నిర్మించుకునేందుకు

# రేషన్ బియ్యం అక్రమ రవాణా ను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

సేకరించి, 6-ఏ నివేదికకు జతపరిచి సమర్పించాలన్నారు .సాంకేతిక సహాయకులు నమూనాలను వాహనం నంబరు, స్వాధీనం తేదీతో ప్రత్యేక బ్యాగులో భద్రపరచాలి. విశ్లేషణ ప్రక్రియను ఫోటో ,వీడియో కవరేజ్ చేయాలన్నారు, వాటిని నివేదికతో సమర్పించాలి.బియ్యం రవాణాకు సంబంధించిన బిల్లులను ఏసీటీఓ అధికారులు ఒక రోజులో గా పరిశీలించి, వాహన రాకపోకల మూలాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న అక్రమ రవాణా బియ్యంను ప్రతి 15 రోజులకు ఒకసారి పత్రికలలో ప్రకటన ఇచ్చి, బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని సూచించారు. కోర్టులలో ప్రభుత్వ ప్రయోజనాలను రక్షించేందుకు, డీసీఎస్ఓ ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల తో సమావేశమై సమన్వయంతో ముందుకు సాగాలి. ప్రభుత్వ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలి.జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు నిల్వలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్( రెవిన్యూ ) మాధురి , డి ఎం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్, కమర్షియల్ టాక్స్ అధికారులు పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# అసైన్మెంట్ రహదారులపై రెవెన్యూ దృష్టి

(మొదటి పేజీ తరువాయి..)

అసైన్‌మెంట్ భూముల్లోని రహదారులు ప్రైవేటు వెంచర్లకే చేరుతున్నాయన్న సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. గురువారం కొండాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లం రాజు స్వయంగా మునిదేవునిపల్లి శివారులోని సర్వే నంబర్ 92 ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు.పరిశీలన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “92 సర్వే నంబర్ పరిధిలోని అసైన్‌మెంట్ భూముల్లో పాత రహదారులు రైతుల రవాణా కోసం వేసినవే. అయితే వాటిని కొన్ని ప్రైవేటు వెంచర్లు కూడా అప్రోచ్ రోడ్‌లుగా వాడుకుంటున్నట్లు సమాచారం. ఈ అంశంపై పూర్తి స్థాయి సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాము” అని తెలిపారు.స్థానిక రైతులు సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి. ఈ తనిఖీతో వెంచర్ల అసైన్‌మెంట్ రహదారుల దుర్వినియోగంపై స్పష్టత రానున్నదని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాల్ల నాగుల శ్వేత వెంకట్ చారి.



**చేర్యాల మేజర్ న్యూస్ ....**

చేర్యాల ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని,రైతులు కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాల్ల నాగుల శ్వేత వెంకట్ చారి అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ నాల్లనాగుల శ్వేత -వెంకట్ చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్వేత వెంకట్ చారి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,389, సాధారణ రకానికి చెందిన వడ్లకు రూ.2,369 చెల్లిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యంను దళారులకు విక్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య,సిపి మలిపెద్ది సుజాత,దొడ్డి వెంకటేష్,శెట్టే యాదగిరి,బండారి నర్సయ్య,శెట్టే యాదయ్య, అనిల్,బండారి కనకయ్య,

# బక్కి దుబ్బారాజాయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్




**దుబ్బాక/అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:**

భూంపల్లి గ్రామ వాస్తవ్యులు బక్కి దుబ్బారాజాయ్య ఆకస్మాత్తుగా గుండె పోటు తో మరణించగా ఎస్సి ఎస్టీ చైర్మన్ వెంకటయ్య వారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇటీవలే అనారోగ్యం తో మరణించిన వడ్ల రాములు కుటుంబీకులను పరామర్శించారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు ఎస్సి ఎస్టీ చైర్మన్ వెంకటయ్య తో పాటు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దోమకొండ నర్సింలు మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్ పర్స స్వామి పర్స ప్రవీణ్ పుణ్యమైన కృష్ణ హరి పాపని సురేష్ బాల చారి ప్రభాకర్ గోపి శ్రవణ్ స్వామి పాండు శ్రీను ప్రశాంత్ స్వామి దుబ్బాక మాజీ మున్సిపల్ చైర్మన్ భూమిరెడ్డి కౌన్సిలర్ స్వామి మల్లేశం గౌడ్ తదితరులు ఉన్నారు.

# అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.....

**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలగిరి ప్రదర్శన చేయాలనుకునే భక్తుల కోసం సిద్దిపేట డిపో నుండి నవంబర్ 3 నాడు సాయంత్రం 5 గంటలకు ప్రసిద్ధ,పవిత్ర అరుణాచలం పుణ్యక్షేత్రంలో గిరి ప్రదర్శన చేయాలనుకునే సిద్దిపేట , దుబ్బాక పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సిద్దిపేట డిపో వారు ఒక ప్రత్యేక, అధునాతన సూపర్ లగ్జరీ బస్సు నడిపించనున్నట్లు స్థానిక ఆర్ టి సి డిపో మేనేజర్ భవభూతి గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. నవంబర్ 3 నాడు సాయంత్రం 5 గంటలకు సిద్దిపేట నుండి వయా హైదరాబాద్ ద్వారా బయలుదేరి 4న ఆంధ్ర ప్రదేశ్ లోని కాణిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం,వేలూరు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి(గోల్డెన్ టెంపుల్)దర్శనం అనంతరం 5 న అరుణాచలం గిరి ప్రదక్షణ,దర్శనం పూర్తయిన తర్వాత 6 నాడు తిరుగు ప్రయాణంలో ఉదయం శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం దర్శనం చేసుకొని నవంబర్ 6 న రాత్రికి సిద్దిపేటకు చేరుకుంటుందని తెలిపారు.టిక్కెట్ ధర ఒక్కొక్కరికి పెద్దలకు 4,500 పిల్లలకు 3000 రూపాయలు (కేవలం బస్ ఛార్జి మాత్రమే) ఉంటుందన్నారు.అడ్వాన్స్ బుకింగ్, మరిన్ని వివరాలకు 7382875119 ,,,, 8340951329 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఆర్ టి సి కల్పిస్తున్న ప్రయాణ సౌకర్యాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకొని, కార్తీక పౌర్ణమి వేళ పవిత్రమైన అరుణాచలేశ్వరుడిని దర్శించి ఆ మహాశివుని ఆశీస్సులు పొందాలని కోరారు.

# రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ కి చికోడు విద్యార్థిని ఎంపిక

**దుబ్బాక మేజర్ న్యూస్:**



ప్రజ్ఞాపూర్ లోఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి బీచ్ వాలీబాల్ ఎంపిక పోటీలు సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో అండర్ 17 బాలికల విభాగంలో దుబ్బాక మండల పరిధిలోని చికోడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ చికోడు పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎం.డి. సమీరా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనది. రాష్ట్ర స్థాయికి ఎంపికైన సమీరాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బాలరాజ్ పిడి ఉపాధ్యాయులు పి. భాను కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం మధు కనకయ్య విట్టల్ బాలకిషన్ సుచరిత జ్యోతి లింగం రాజశేఖర్ నాగరాజు ఎల్లం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలను ప్రారంభించాలి...

**చేర్యాల మేజర్ న్యూస్ ...**



చేర్యాల మండలంలోని ఆకునూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ కొనుగోలు కాంటాలు ప్రారంభం కాలేదని రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చి 15 రోజులైనప్పటికీ ఎప్పుడు కొనుగోలు కాంటాలు ప్రారంభిస్తారని రైతులు ఎదురు చూస్తున్న పరిస్థితి మండల%శీ%లో ఉంది. మండలంలోని ఆకునూరు గ్రామ ఐకెపి నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కుప్పలతో నిండిపోయిందని కొనుగోళ్ళు ప్రారంభం కాకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే కొనుగోళ్ళు ను మొదలుపెట్టి ధాన్యాన్ని తూకాలు వేసి రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి వెంట వెంటనే ధాన్యాన్ని గోదాములకు చేర్చాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున మండలంలోని ఆకునూరు గ్రామ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ రైతులు తమ వరి పంటను కోత కోసి అమ్మకానికి సిద్ధం చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాస్తున్నారని 15 రోజులైనా వరి ధాన్యాన్ని కాంటాలు వేసి గోదాములకు తరలించే ప్రయత్నం ప్రభుత్వము, ఐకెపి అధికారులు చేయడం లేదని వెంటనే కొనుగోలు కాంటాలు ప్రారంభించి రైతుల ధాన్యాన్ని గోదాములకు చేర్చాలని ప్రతిరోజు అనుకోకుండా అకాల వర్షాలు కురుస్తూ ఆరబెట్టిన ధాన్యం పాడైపోయే పరిస్థితులు కనబడుతున్నాయని కొనుగోలు కాంటాలు ఆలస్యమైనా కొద్దీ రైతులకు నష్టం జరుగుతున్న పరిస్థితి ఉందని రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలం పండిన వరి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ ఒక్క రైతు ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేదని కాంటాలు ప్రారంభించనేలేదని, వెంటనే కాంటాలు ప్రారంభించి ధాన్యాన్ని గోదాములకు చేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొండకాయల సంపత్ ,రమేష్, గోపాల్ రెడ్డి, కడారి రాజయ్య, అనుముల శ్రీనివాస్ రెడ్డి, కడారి సాయిబాబా, బాలవ్వ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి షాది ముబారకు చెక్కుల పంపిణీ...

## మొక్క జొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలి...
## మంత్రి వివేక్ కు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి..



**దుబ్బాక మేజర్ న్యూస్:**
కెసిఆర్ హయాంలో దుబ్బాక నియోజకవర్గం లో మల్లన్న సాగర్ లాంటి భారీ ప్రాజెక్టు నిర్మించుకొని ప్రధాన కాలువలు నిర్మించుకోవడం జరిగిందని ఉప కాలువల నిర్మాణం కోసం ప్రభుత్వం దృష్టి సారించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ కు విజ్ఞప్తి చేశారు. అక్బర్ పేట- భూంపల్లి మండలంలోని నగరం పరిధిలోని రామలింగేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకంలో భాగంగా ఇంచార్జి మంత్రి తో కలిసి ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ప్రాజెక్టు నిర్మించుకున్నా ఉప కాలువలు లేవని రైతులకు సాగునీటి గోస తీరడం లేదన్నారు. యాసంగి లో సాగు పెరిగే అవకాశం ఉంది కావున ఉప కాలువలు నిర్మిస్తే యాసంగి లో నీటి సమస్యలు ఉండే అవకాశం లేదన్నారు. అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా చూడాలని రవాణా గోదాం సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం తో రైతులు క్వింటాల్ కు రూ : 500 వరకు నష్ట పోతున్నారని వెంటనే ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి ఫై పూర్తి స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష కార్యక్రమం నిర్వహించాలని ఆయన కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని వెంటనే బాగు చేయాలని కోరారు. కెసిఆర్ హయాంలో పురుడు పోసుకున్న కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం మూలంగా నిరుపేద వధువులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన కితాభిచ్చారు. చెక్కుల కోసం లబ్ధిదారులను గంటల తరబడి వేచి చూడేలా చూసేలా చేయడం సరికాదని వారి కనీసం తాగునీరు కూడా ఇవ్వడం చెక్కుల కోసం లబ్ధిదారులను గంటల తరబడి వేచి చూసేలా చేయడం సరికాదని వారికి కనీసం తాగునీరు కూడా ఇవ్వకపోవడం పద్ధతి కాదని అధికారులను ఆయన హెచ్చరించారు.

# కోతుల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## ప్రతి జిల్లాకు 200 ఎకరాలు కేటాయించి ప్రహారి నిర్మించాలి
## ప్రజలపై దాడి చేసి చంపేస్తున్న వనరులు
## పట్టించుకోని పాలకవర్గాలు, అధికార యంత్రాంగం
## -సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**చేర్యాల మేజర్ న్యూస్ ...**
చేర్యాల : కోతుల బెడదను శాశ్వతంగా నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలోని కార్యకర్తలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో వేల సంఖ్యలో కోతులు విచ్చలవిడిగా విజృంభిస్తూ మనుషులపై దాడులు చేస్తున్నాయని దాడుల్లో ఎంతోమందికి తీవ్ర గాయాలపాలై క్షతగాత్రులుగా మారి చనిపోయిన సంఘటనలు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయలు, పండ్ల తోటలు, చిరు ధాన్యాలు ధ్వంసం చేస్తూ రైతాంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఇంటి పైకప్పులు చెడగొట్టి, ఇండ్లలోకి ప్రవేశించి తినుబండారాలు, వడ్డించిన అన్నం సైతం చిందర వందరగా చేస్తూ ఇంట్లో ఉన్న గృహిణులు, చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులకు పాల్పడుతూ విధ్వంసం సృష్టిస్తున్నాయని అన్నారు. కోతులను శాశ్వతంగా నివారించేందుకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించి ప్రతి జిల్లాకు రెండు వందల ఎకరాల ప్రభుత్వ ఫారెస్ట్ భూమిని కేటాయించి ప్రహారి గోడ నిర్మించి అందులో కోతులను చేర్పించి పండ్లు, కూరగాయల తోటలు పెంచి ఆహారంగా అందించాలని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, కుడిక్యాల బాల్ మోహన్, మల్లం అంజయ్య, ఏఐటీయూసీ నాయకులు పర్వతం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై గ్రామసభ.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**



ముద్దూరు మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ సమక్షంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పై గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ఏపీవో మంజుల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026-2027 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనుల గుర్తింపు పై ప్రణాళిక చేయుట కొరకు గ్రామసభ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ వెంకటమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణకు విరాళం అందజేత

**సిద్దిపేట ప్రతినిధి/ కొమురవెల్లి, మేజర్ న్యూస్......**



మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వాణి కొమురవెల్లి మండలంలోని రామ్ సాగర్ వాస్తవ్యులు మరియు నంగునూరు మండలంలోని ఖానాపూర్ వాస్తవ్యులు ఒంటేరు రాజశేఖర్ రెడ్డి, స్వప్న దంపతులు స్వామివారి దేవాలయానికి ఒక లక్ష 100116 చొప్పున గురువారం రోజున ఇద్దరు విరాళము చెల్లించి ఏఈఓ చేతుల మీదుగా మహారాజ పోషకులు సభ్యత్వ రసీదు తీసుకున్నారు దేవాలయ అర్చకులు వీరికి స్వామివారి ప్రసాదం మరియు శేష వస్త్రాలు స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు ,ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ ,స్థానాచారి మల్లయ్య ,చిన్న మల్లికార్జున్ ,అర్చకులు మట%శీ% జగదీశ్వర్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మరాజ్యం తో పాటు తదితరులు ఉన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దుబ్బాక శాసనసభ్యులు

**దుబ్బాక / అక్బర్ పేట-భూంపల్లి మేజర్ న్యూస్:**



భూంపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా గురువారం రోజున ప్రారంభించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దు అని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ధాన్యం కొనుగోలు లలో ఎలాంటి అవకతవకలు జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, చైర్మన్ వెంకటయ్య లతో పాటు మండల ఏవో సత్యాన్వేష్,ఏఈఓ రోహిత్, పిఎసిఎస్ డైరెక్టర్లు చైర్మన్లు మాజీ సర్పంచ్లు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు జడ్పిటిసిలు నాయకులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబీకులు గ్రామస్తులు రైతులు హమాలీ కార్మికులు తదితరులుఉన్నారు.

# పేట బస్టాండ్ తనిఖీ చేసిన నారాయణఖేడ్ ఆర్టీసీ డిఎం..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట బస్టాండ్ ను గురువారం నారాయణఖేడ్ ఆర్టీసీ డిఎం సుబ్రహ్మణ్యం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. సమయానికి అనుగుణంగా ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్సులు నడపడం జరుగుతుందన్నారు.. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలన్నారు.. పేట బస్టాండ్లో తగిన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఆయన వెంట ఆర్టీసీ సిబ్బంది నరసింహులు ఉన్నారు..

# నాణ్యతలేని విత్తనాల పంపిణీతో రైతుకు తీవ్ర నష్టం.....



**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**

నాణ్యమైన మొక్కజొన్న విత్తనాలు ప్రభుత్వం అందిస్తుందని ఆశతో రైతులు సబ్సిడీలో మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసి పంటను సాగు చేశారు. వేసిన మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్న సంఘటన దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బైరాన్ పల్లి గ్రామానికి చెందిన చింతల రాజు పది రోజుల క్రితం ప్రభుత్వం అందించిన నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన సబ్సిడీ విత్తనాలను మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి అగ్రోస్ కేంద్రంలో ఒక్కొక్క బ్యాగు 680 చొప్పున రెండు బ్యాగులను కొనుగోలు చేసి ఎకరం భూమిలో సాగు చేయడం జరిగింది. సాధారణంగా వారం రోజుల వ్యవధిలో మొలకెత్తాల్సిన మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తలేదు. అదే సమయంలో సాగు చేసిన వేరే కంపెనీ మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తాయి. సబ్సిడీ విత్తనాలు మొలకెత్తక పోవడంతో ఆందోళనకు గురైన రైతు రాజు ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో ఏఈఓ అఖిల్ గురువారం రాజు వ్యవసాయ బావి వద్దకు వచ్చి భూమిని సందర్శించి మొలకెత్తని మొక్కజొన్నలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్మినేషన్ సమయంలో సమస్య తలెత్తినట్లు తెలిపారు. దూల్మిట్ట మండలంలో 80 కిలోల మక్కా విత్తనాలు అమ్మినట్లు తెలిపారు. వీరందరికీ డబ్బులు తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైతు మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీలో నాణ్యమైన విత్తనాలు అందిస్తుందని ఆశ తోటి మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేశానని అన్నారు. సాగుకు ఖర్చు ఎకరానికి సుమారు 15000 వచ్చిందని తిరిగి మళ్లీ సాగు చేయాలంటే మరింత ఖర్చుతో తీవ్రంగా నష్టపోతానని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన తమకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు డిమాండ్ చేశారు.



# ప్రజలకు సరిపడ ఆర్టీసీ బస్సులు నడపండి

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలో స్థానిక ప్రజలకు సరిపడా ఆర్టీసీ బస్సులు లేవని విద్యార్థులు,కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తూ రోడ్డుపై ధర్నాకు దిగారు. అదనపు బస్సులు వేయాలంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఒక గంటకు పైగా నిర్వహించిన ధర్నాలో విద్యార్థులు, వ్యాపారస్తులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బొల్లారం మున్సిపల్ నుంచి మియాపూర్ కు వెళ్లేందుకు ఉదయం సమయంలో కేవలం మూడు బస్సులు మాత్రమే ఉన్నాయని వీటిలో అత్యధిక శాతం రద్దీ నెలకొంటుందని వాపోయారు. ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికుల సంఖ్య ను దృష్టిలో ఉంచుకొని అదనంగా బస్సులు నడపాలని స్థానిక ప్రజలు, విద్యార్థులు డిమాండ్ చేశారు. విద్యార్థుల ధర్నా తో ట్రాఫిక్ జాం నెలకొనడంతో పోలీసులు కలుగజేసుకొని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి అదనపు బస్సులు వేసేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో విద్యార్థులు, కార్మికులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# మహా దర్నాను విజయవంతం చేయాలి



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

ఈ నెల 24న రాష్ట్ర రాజధాని లోని హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద జరగే మహా దర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని కర పత్రం విడుదల చేశారు. గురువారం బిసి సంఘం ఆధ్వర్యంలో కర పత్రం విడుదల చేసిన అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ 42శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 24న ఇంద్ర పార్క్ వద్ద జరగబోయే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కొరకు కరపత్రం విడుదల చేశారు. బీసీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు విశ్వనాథ్, రాజశేఖర్, పెంటయ్య తదితరులు ఉన్నారు.

# కలిసి కట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



ఎన్ఆర్ఈజీఎస్ పనుల కోసం గ్రామాల్లోని ప్రజలందరూ కట్టుగా పనులను గుర్తించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఈనా అన్నారు.ఇందులో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2026- 27 సంవత్సరానికి సంబంధించి పనుల గుర్తింపు కోసం గురువారం నాడు మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సభలో ప్రజలు తమ గ్రామానికి అవసరమైన పనులను వివరిస్తే వాటిని చేపట్టేందుకు వీలు ఉంటుందన్నారు. సూచించిన పనులలో ఏవి ముఖ్యమైనవో గ్రామ సభ నిర్ణయించి, వాటికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామ సభలో అమలు చేయబడిన ఎన్ఆర్ఈజీఎస్ పనులు, వాటి ఖర్చుల గురించి చర్చించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం అమలులో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. అంతకు ముందు వచ్చే ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో చేపట్టే పనులు, వ్యక్తిగత పనులు, గోట్ సైడ్ షేడ్స్ పొలిటిషర్ట్స్ , పండ్లతోటల పెంపకం తదితర వాటిపై వివరించగా.. కొత్తగా ఎవరైనా పని అవసరం ఉంటే వివరాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు ఏపీఓ రంగారావు ఫీల్డ్ అస్టెంట్, ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్ సిద్దయ్య స్వామి, మోహన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సదర్ కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేటర్ పుష్ప నగేష్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ ఆవరణంలో నూతన సదర్ కమిటీ అధ్యక్షులు రాగం రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామచంద్రపురం సదర్ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించి,సదర్ సమ్మేళనం ప్రారంభించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .అనంతరం పటాన్చెరు ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సదర్ ఉత్సవంలో పాల్గొని,పోతులను తెచ్చిన వారికి సన్మానించి,సత్కరించడం జరిగింది.వారితో స్థానిక గ్రామ పెద్దలు,నాయకులు



# రోడ్లు బాగు చేయకపోతే సచివాలయంను ముట్టడిస్తాం...

**మొక్కజొన్న కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారు..?**

**దుబ్బాక నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన చేసిన...**

**ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...**

**వరిధాన్యం కొనుగోళ్లు ప్రారంభం..**

**పలువురికి పరామర్శ..**



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దౌల్తాబాద్/రాయపోల్/మిరుదొడ్డి/అక్బర్ పేట-భూంపల్లి అకాల వర్షాలతో రోడ్లు దెబ్బతిని ప్రమాదాలలో పలువురు మరణిస్తున్నా ప్రభుత్వానికి సోయలేదని వారం రోజుల్లో రోడ్ల మరమ్మత్తు కోసం కార్యాచరణ ప్రకటించకపోతే రోడ్డు ప్రమాద బాధితులు ప్రజలతో కలిసి హైదరాబాదులోని సచివాలయం ను ముట్టడిస్తామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దుబ్బాక నియోజకవర్గం లోని రాయపోల్ మండలంలోని బేగంపేట దౌల్తాబాద్ మండలంలోని దీపాయంపల్లి శేరిపల్లి-బందారం దొమ్మాట గాజులపల్లి మిరుదొడ్డి మండలంలోని చెప్యాల మిరుదొడ్డి కాసులాబాద్ అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని మోతే భూంపల్లి బేగంపేట గ్రామాల్లో ఐకెపి సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల మూలంగా రోడ్లు దెబ్బతిన్నాయని పలుమార్లు పంచాయతీరాజ్ రోడ్డు భవనాల శాఖ మంత్రులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. దెబ్బతిన్న రోడ్ల మూలంగా రోడ్డు ప్రమాదాల్లో పలువురు మరణించారని ఎంతోమంది గాయపడ్డారని అయినా ప్రభుత్వానికి సోయి లేదన్నారు. బీఆర్ఎస్ హయంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు రోడ్ల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తే వాటిని కూడా రద్దు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొత్తగా హామ్ పథకం ద్వారా రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వాటిలో ముందు వరుసలో దుబ్బాక నియోజకవర్గం రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.హామ్ పథకం లో మంజూరైన రోడ్లకు ఇంతవరకు టెండర్ పనుల ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికైనా హామ్ పథకంలో ఎన్ని రోడ్లు మంజూరు చేస్తున్నారో వారం రోజుల్లో వివరాలన్ని ఇవ్వాలని లేని పక్షంలో దుబ్బాక నియోజకవర్గ ప్రజలతో కలిసి సచివాలయం ముందు ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. రోడ్ల అభివృద్ధి విషయం లో రాజకీయాలకు తావు లేదని ప్రజల పక్షాన అన్ని పార్టీ లు కలిసి ముందుకు రావాలని ఆయన కోరారు.ఇటీవల లింగరాజ్ పల్లి లో బి ఆర్ ఎస్ నాయకులు ప్రకాష్ తండ్రి మరణించగా ఎమ్మెల్యే వారిని పరామర్శించారు..అలాగే నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో పలువురిని ఎమ్మెల్యే పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**రైతులు నష్ట పోతున్నా..మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించరా..?**

మొక్కజొన్న పంట చేతికి రావడం జరిగిందని ఇప్పటికే సగం ధాన్యం రైతులు రూ 500 నష్టానికి అమ్ముకున్నారని కొనుగోలు కేంద్రాలు ఇంకెప్పుడు ఏర్పాటు చేస్తారని ఎమ్మెల్యే ప్రభుత్వం ను ప్రశ్నించారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 2400 ఉండగా మార్కెట్ లో 1800-1900కే రైతులు అమ్ముకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులకు కష్టాలు తప్పడం లేవని విత్తనాల నుండి మొదలు కొని యూరియా వరకు చివరికి పంట అమ్ముకునే సమయంలో కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.



## మృతుని కుటుంబానికి చేయూత.....

**మద్దూరు/మేజర్ న్యూస్...**



మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన ఏలూరి రామకృష్ణ ఇటీవల మృతి చెందడంతో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం పార్టీ నాయకులతో కలిసి గురువారం తమ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం దశదినకర్మ సందర్భంగా తమ వంతుగా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేక శ్రీనివాస్, ఎండి హైమద్ అలీ, శ్రీరాముల వెంకటేష్, ఉల్లెంగల బాలమల్లు, ఏలూరు ఈశ్వర్, గండు లోకేష్, బోడ పట్ల మహేష్, ఏలూరి భాస్కర్, ఏలూరి భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.....

**హుస్నాబాద్ ఏసిపి సదానందం....**

**మద్దూర్/మేజర్ న్యూస్...**



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. గురువారం సాయంత్రం మద్దూర్ పోలీస్ స్టేషన్ ను ఏసీపి సందర్శించారు. పోలీసులకు పలు సూచన లు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా వాగులో నుంచి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులు నిగా పెట్టాలన్నారు. దొంగతనాల నివారణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గ్రామాలలో బెల్ట్ షాపులను పూర్తిస్థాయిలో మూసివేయాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. గ్రామాలలో రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షేక్ మహబూబ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

నియోజకవర్గ పరిధిలోని కోహీర్ మండల పరిధిలోని గురుజువాడ గ్రామ నివాసి జంగంగారి సురేష్ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ త్యాగం మరువలేనిదని డిఎస్పి సైదా నాయక్ పేర్కొన్నారు . అమరవీరుల స్మరణ వారోత్సవాల భాగంగా అమరుడు జంగం సురేష్ చిత్ర పట్టం నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సురేష్ కుటుంబ సభ్యులకు యోగక్షేమం తెలుసుకున్నారు . అమరుడు కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ శివలింగం, ఎస్ఐ. నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ కి చికోడు విద్యార్థిని ఎంపిక

**దుబ్బాక మేజర్ న్యూస్:**

ప్రజ్ఞాపూర్ లోఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి బీచ్ వాలీబాల్ ఎంపిక పోటీలు సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ పోటీలలో అండర్%-%17 బాలికల విభాగంలో దుబ్బాక మండల పరిధిలోని చికోడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ చికోడు పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎం.డి. సమీరా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనది.రాష్ట్ర స్థాయికి ఎంపికైన సమీరాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బాలరాజ్ పిడి ఉపాధ్యాయులు పి.భాను కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం మధు కనకయ్య విట్టల్ బాలకిషన్ సుచరిత జ్యోతి లింగం రాజశేఖర్ నాగరాజు ఎల్లం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్, జూనియర్ కాలేజీ సంబంధించి పెండింగ్ పనులను

# పరిశీలించి సమీక్ష చేసిన నిర్మల, జగ్గారెడ్డి



(మొదటి పేజీ తరువాయి..)

లు ఖర్చు అవుతుందని తెలిపిన అధికారులు 50 లక్షల నిధుల కోసం కలెక్టర్ కు టీజీఐఐసి చైర్ పర్సన్ లెటర్ హెడ్ పై వినతి పత్రం ఇవ్వాలని సూచన జూనియర్ కళాశాల లో సెకండ్ ఫ్లోర్ లో అదనపు తరగతి గదుల ఏర్పాటు, సేఫ్టీ వాల్ లు, సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి నీ కోరిన ప్రిన్సిపాల్అదనపు తరగతి గదులు, సేఫ్టీ వాల్, గ్రిల్స్ కోసం మరో 50 లక్షల నిధుల కు కలెక్టర్ కు లేఖ ఇవ్వాలని సూచించిన జగ్గారెడ్డిజూనియర్ కళాశాల లో నిరుపయోగంగా శిథిలావస్థ లో ఉన్న భవనాలను కూల్చి వేసేందుకు కలెక్టర్ కు సమాచారం అందించాలని సూచన కూల్చివేత లకు సంబంధించి ప్రొసీజర్ త్వరగా పూర్తి చేసి కూల్చివేత పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి జూనియర్ కళాశాల, హై స్కూల్ గ్రౌండ్ , ప్లే గ్రౌండ్ లో వర్షం పడితే నీళ్ళు నిలుస్తున్నాయని జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులుగ్రావెల్ కోసం 20 లక్షల రూపాయ లు ఖర్చు అవుతుందని, అందుకోసం కలెక్టర్ కు వినతి పత్రం అందించా లని సూచనబాయ్స్ హై స్కూల్ లో మన ఊరు మన బడి కింద నిర్మించిన రెండు అంతస్తుల బిల్డింగ్ కు కలర్ లు వేయాలని జగ్గారెడ్డి కి తెలిపిన ఉపాధ్యాయులు పెయింటింగ్ కోసం 10 లక్షల రూపాయల నిధుల కోసం లేఖ ఇవ్వాలని సూచించారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి

## చేర్యాల వ్యవసాయ మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె హైమావతి.

**చేర్యాల మేజర్ న్యూస్ ...**

చేర్యాల మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెంటర్ లో పాడి క్లీనర్, తేమ శాతం కొలత యంత్రాలు, కాంటలు, టార్పలిన్ కవర్లు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. గత పది రోజులుగా సెంటర్ లో ఆరబోయగ తేమశాతం వచ్చిన కూడా కొనుగోలు చేయట్లేదని రైతులు కలెక్టర్ కి విజ్ఞప్తి చెయ్యగా తేమశాతం వచ్చిందని వడ్లు క్లీనింగ్ చేయించి వెంటనే గన్నిలలో నింపి లోడ్ చేయించాలని సెంటర్ సిబ్బంది ని మరియు తహసిల్దార్ ను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చెయ్యాలని విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందిని ఆదేశించారు. మండలంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు పర్యవేక్షణ చెయ్యాలని తహసిల్దార్ ను ఆదేశించారు. అనంతరం ప్రాంగణం లోని మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తేమశాతం తనికి చేశారు. మొక్కజొన్నలు ఎండాక క్లీనింగ్ చేసి వెంటనే లోడ్ చెయ్యాలని సెంటర్ సిబ్బందిని ఆదేశించారు.



# వరి కోత సమయంలో హార్వెస్టర్ నడిపేటప్పుడు తీసుకునే జాగ్రత్తలు తీసుకోవాలి



## మండల వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు వరి కోత సమయంలో హార్వెస్టర్ నడిపేటప్పుడు తీసుకునే జాగ్రత్తల గురించి రైతులకు మండల వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్ అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా హార్వెస్టర్ నడిపేటప్పుడు ఆర్పిఎం 19-20 కి పైన ఉండే విధంగా చూసుకోవాలి B2 గేర్ లో మాత్రమే హార్వెస్టర్ నడపాలని సూచించడం జరిగింది. మరియు వరిలో కొయ్య కాళ్లు కాల్చడం వల్ల జరిగే నష్టాలను అలాగే వరి కొయ్య కాళ్ళను తగలబెట్టకుండా భూమిలోనే కలియ దున్నడం వల్ల అది కూడా ఒక ఎరువుల ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో స్వప్న జాదవ్ తోపాటు ఏఈవోలు సాహితీ, స్రవంతి, నరేందర్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.



# పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

నియోజకవర్గ పరిధిలోని కోహీర్ మండల పరిధిలోని గురుజువాడ గ్రామ నివాసి జంగంగారి సురేష్ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ త్యాగం మరువలేనిదని డిఎస్పి సైదా నాయక్ పేర్కొన్నారు . అమరవీరుల స్మరణ వారోత్సవాల భాగంగా అమరుడు జంగం సురేష్ చిత్ర పట్టం నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సురేష్ కుటుంబ సభ్యులకు యోగక్షేమం తెలుసుకున్నారు . అమరుడు కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ శివలింగం, ఎస్ఐ. నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కేసీఆర్ కాలనీ ఆదర్శవంత కాలనీగా తీర్చిదిద్దుతాం



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో గురువారం నిర్వహించిన అభివృద్ధి కమిటీ ప్రత్యేక సమావేశంలో టీపీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలు నివాసముండే కేసీఆర్ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంత కాలనీగా మార్చేందుకు కృషి చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతామని, వారం రోజుల్లో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రేసీఆర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నికలు కూడా నిర్వహించారు.అధ్యక్షుడిగా డిజీ శ్రీనివాస శర్మ, గౌరవ అధ్యక్షులుగా బాలమణి, ప్రధాన కార్యదర్శిగా దిడ్డి మల్లేశం, కోశాధికారిగా దేవుని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రుద్రోజి స్వామి, కుద్బోద్దిన్, నమండ్ల రమేష్, సంయుక్త కార్యదర్శులుగా సాదుల యాదగిరి, తుజాల శ్రీనివాస్ గౌడ్, చిర్ర సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా బసన్నపల్లి మల్లేష్ యాదవ్, ఊడెం దేవరాజు, పటేరి రాము, కర్రే నరేందర్, కార్యవర్గ సభ్యులుగా తుడుం పెంటయ్య, బల్ల యాదగిరి, మెకొండ యాదగిరి, గూగుల రాజేష్ ఎన్నికయ్యారు.అదే విధంగా యూత్ కమిటీలో దేవుని ప్రకాష్ అధ్యక్షుడిగా, అరుణ్, సాయి మణి, ఉన్న తేజ, దస్తగిరి, భానుచందర్ ఉపాధ్యక్షులుగా, సచిన్ సాగర్ ప్రధాన కార్యదర్శిగా, ఓంకార్ కోశాధికారిగా, రుతిక్, అఫ్రోజ్ ఖాన్, అజయ్, సాయి కృష్ణ, జి. రాహుల్ సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.మహిళ కమిటీలో బండి మంజుల అధ్యక్షురాలిగా, పుట్టి లక్ష్మి, కళావతి, కవిత ఉపాధ్యక్షులుగా, పుట్టి యాదగిరి ప్రధాన కార్యదర్శిగా, దిడ్డి సబిత కోశాధికారిగా, మర్కు సునీత సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.తరువాత మాట్లాడిన కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు డిజీ శ్రీనివాస శర్మ, తనపై విశ్వాసం ఉంచి ఎన్నిక చేసినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.సమావేశంలో కాలనీ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ విధులు బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**



పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పలు విభిన్న విభాగాలు. విధులు బాధ్యతలు పోలీస్ స్టేషన్ పనితీరు రికార్డులు ఎఫ్ఐఆర్ నమోదు తదితర అంశాలపై పెద్దశంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం పెద్ద శంకరంపేట లోని పోలీస్ స్టేషన్ లో ప్రభుత్వ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలు డాన్ బాస్కో పాఠశాల విద్యార్థులకు పోలీసు వ్యవస్థపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. విద్యార్థులకు రోడ్డు భద్రత సైబర్ సెక్యూరిటీ మత్తు పదార్థాల వాడకం పట్ల కలిగే అనర్థాల గురించి వివరించారు.. పోలీసు వ్యవస్థ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో పేట ఏఎస్ఐ చంద్రమోహన్. పోలీస్ సిబ్బంది ఆయా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు...

## వీరభద్ర ఆలయాన్ని సందర్శించిన మెదక్ డిఎస్ఓ:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని పురాతన వీరభద్ర ఆల యాన్ని సందర్శించిన డిఎస్ఓ నిత్యానందం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం రోజున తొలి సోమవారం కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ఆకాశ దీపాన్ని వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వీరభద్ర కమిటీ సభ్యులు డిఎస్ఓ నిత్యానందం కి వీరభద్ర కమిటీ అధ్యక్షుడు ఆనంద్ శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆనంద్ శ్రీధర్ గౌడ్ భాస్కర్ శ్రీనివాస్ నితిన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భారీగా గంజాయి పట్టివేత




**తూప్రాన్, మేజర్ న్యూస్**

తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద గంజాయి తరలిస్తున్న సుమారు 50 కిలోల గంజాయిని పట్టుకున్న సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు. హైదరాబాద్ బండ్ల గూడకు చెందిన చాంద్ మియా, ఎండీ ఇలియాస్, సల్మాన్ షరీఫ్ లు గంజాయి తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు నిజామాబాద్ వైపు నుండి హైదరాబాద్ బండ్ల గూడకు వెళ్తున్న క్రమంలో ఎస్వోటీ పోలీసులు వెంబడించగా గంజాయి తరలిస్తున్న ఎర్టిగా వాహనం బోల్తా పట్టడంతో గంజాయి గుట్టు రట్టయింది. టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అర్ధరాత్రి స్వాధీనం చేసుకున్న గంజాయిని తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా, గంజాయి తరలిస్తున్నారనే అనుమానం రాకుండా ఫ్యామిలీ సహా, చిన్న పిల్లలతో కలిసి గంజాయి అక్రమ రవాణా చేయడం గమనార్హం. గంజాయి తరలిస్తున్న ఎర్టిగా వాహనం బోల్తా పడ్డప్పటికీ ఎవరికీ ఏం కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ నవీన్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి, అడిషనల్ డీసీపీ అందంగా శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా ఆరోగ్యం పై విష్ణు కెమికల్స్ కాలుష్యపు కాటు

## పరిశ్రమపై చర్యలకు గ్రామస్తుల డిమాండ్



**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ పారిశ్రామిక వాడలోని విష్ణు కెమికల్స్ పరిశ్రమ నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాల్లోకి వాయు కాలుష్యాన్ని విడుదల చేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమ ద్వారా విడుదలవుతున్న వాయు కాలుష్యంతో చిన్నారులకు, వృద్ధులకు



శ్వాసకోశ వ్యాధులతో పాటు చర్మ వ్యాధులు సంభవిస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమ పక్క నుంచి పారిశ్రామిక వాడలోకి వెళ్లే దారిలో పరిశ్రమ నుంచి వచ్చే బూడిద ఏకంగా కళ్ళలో పడి ఎర్రగా మారుతూ మంట పుట్టిస్తున్నాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ నిర్వాకంతో ఊరు విడిచి వెళ్లే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న పరిశ్రమ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కిష్టయ్యపల్లి గ్రామస్తులు పిసిబి యంత్రాంగం తో పాటు ఉన్నతాధికారులను కోరుతున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# తీర్మానం కోసం నామమాత్రంగా గ్రామసభ

**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**

దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో అంగన్వాడి నూతన భవన నిర్మాణం కోసం గ్రామ సభ తీర్మానం కోసం గురువారం పంచాయతీ కార్యదర్శి గ్రామసభను నామమాత్రంగా నిర్వహించారు. గ్రామ సభకు మండల అధికారులు ఎవరూ రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శి అనిత వచ్చిన గ్రామస్తులతో గ్రామ సభను నిర్వహించారు.గ్రామ స్పెషల్ ఆఫీసర్ బూరెల రామకృష్ణ అధ్యక్షతనక గ్రామసభ జరిగినట్లు గ్రామసభ తీర్మాన పత్రంలో పేర్కొన్నప్పటికీ బూరెల రామకృష్ణ మాత్రం సెలవులో ఉన్నారు. అంతేకాకుండా సెలవులో ఉన్న ప్రత్యేక అధికారి రామకృష్ణ తీర్మాన పత్రంపై సంతకం చేసి ఉండడం శోచనీయం. ఒక తీర్మానం కోసం ఆగ మేఘాల మీద అధికారులు లేకపోయినా గ్రామ సభను నిర్వహించడంపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామ ప్రత్యేకాధికారి మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ ను ఫోన్ ద్వారా వివరణ కోరగా తాను తమ వ్యక్తిగత పనులపై సెలవులో ఉన్నానని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ముందు రోజు గ్రామ పంచాయతీ తీర్మాణ పత్రం రాసుకుని వచ్చి తమ సంతకాలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

